విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

సామాజిక సంక్షేమ పింఛన్లను రూ.6,000కు పెంచాలి

విశాలాంధ్ర -భీమవరం: వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత, ఒంటరి మహిళలకు ఇస్తున్న సామాజిక సంక్షేమ పింఛన్లను రూ.6,000 పెంచాలని, విభిన్న ప్రతిభా వంతులకు ఇచ్చే పింఛన్లు రూ.7,000 రూపాయలకు పెంచా లని, సామాజిక సంక్షేమ పింఛన్లకు అర్హత వయస్సు ఏభై ఏళ్ళు కు తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం భీమవరం రూరల్ కొత్తపూసలమర్రు సచివాలయం వద్ద సామాజిక పెన్షనర్ల జిల్లా సంక్షేమ సంఘం కొత్తపూసలమర్రు శాఖ ఆధ్వర్యంలో పించనుదారులు ఆందోళన నిర్వహించారు. అనంతరం సచివాలయ కార్యదర్శి సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తిరుమాని కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - ఆగిరిపల్లి: రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆగిరిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం 100 సభ్యత్వా లతో మొదటిరోజు దిగ్విజయంగా ముగిసిందని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంకం వెంకటేశ్వరరావు, మక్కే వేణుగోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రోపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు చౌటపల్లి సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరంకుశత్వంగా అమలు చేయాలని చూస్తున్న జి పి యస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని , ప్రతినెల ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ పి.యఫ్, ఏ పి జి ఎల్ ఐ రుణాలు విడుదల చేయాలని, పిఆర్‌సి,డిఏ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ హక్ , తాడి ప్రసాద్, యు ఆర్ కె రాజు, ఎస్‌ఏ విఠల్, కే వంశీ విశిష్ట, ఆర్ రాజగోపాల్, ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం శుక్రవారం ప్రమాదా నికి గురై అకాల మరణం చెందిన ఉపాధ్యాయ సంఘం ఎమ్మెల్సీ షేక్ సాబ్జీకి సంతాపం ప్రకటించారు.

సోమేపల్లికి శ్రద్ధాంజలి

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం: విశ్రాంత డిప్యూటీ కలెక్టర్, కవి , సాహితీవేత్త , సోమేపల్లి వెంకటసుబ్బయ్య మృతి తెలుగుసాహితీ లోకానికి తీరని లోటని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సోమేపల్లి వెంకట సుబ్బయ్య అస్వస్థతతో గురువారం రాత్రి గుంటూరులో కన్నుమూశారు.ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.ఆంధ్రజ్యోతి దినపత్రికలో సబ్ ఎడిటర్‌గా జీవితాన్ని ప్రారంభించిన సోమేపల్లి గ్రూప్ 2 ద్వారా ఎమ్మార్వోగా ఎంపికయ్యారని , పెంటపాడు, తాడేపల్లి గూడెం, తణుకు మండలాల్లో ఎమ్మార్వోగా , గుడివాడ, నరసాపురం, గుంటూరు, కేంద్రాల్లో ఆర్డీవోగా , పులిచింతల భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా, జడ్పీ సీఈవోగా ఎన్నో సేవలు అందించారని, నీతీ నిజాయితీలతో, పనిచేసి సమర్థుడైన అధికారిగా పేరు పొందారని డి. సోమసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కవిగా , సాహితీవేత్తగా , పలు కవితా సంకలనాలను ప్రచురించారని , సాహిత్య పోటీలను నిర్వహించారని, ఉత్తమ రచయితలకు అవార్డులు ఇచ్చారని , తాడేపల్లిగూడెం తెలుగు సాహితీ సమాఖ్య, గుంటూరు జిల్లా రచయితల సంఘం, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం వంటి సంస్థలకు అధ్యక్షునిగా సాహితీ రంగానికి విశిష్ట సేవలు అందించారని డి. సోమసుందర్ గుర్తు చేశారు. వారి మృతి సాహితీ లోకానికి తీరని లోటని డి.సోమ సుందర్ ఆ ప్రకటనలో తీవ్ర సంతాపం తెలిపారు.వెంకట సుబ్బయ్య కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ఉద్యోగుల గ్రీవెన్స్ అర్జీలను త్వరగా పరిష్కరించాలి

విశాలాంధ్ర- ఏలూరు : ఉద్యోగుల గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని డిఆర్‌ఓ యం.వేంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏలూరు కలెక్టరేట్‌లో నిర్వ హించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో 9 మంది ఉద్యోగుల నుంచి డిఆర్‌ఓ అర్జీలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో ఎలాంటి ఆలస్యం లేకుండా ఉద్యోగుల అర్జీలకు పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర- భీమవరం: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలు సైతం త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి, ఆవరణలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టరు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలర్పించిన శ్రీపొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి అన్నారు, నేటి యువత శ్రీ పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడిచి రాష్ట్రానికి దేశానికి తమ వంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి జి గణపతిరావు, జిల్లా, మండల సచివాలయాలు అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వర రావు, జిల్లా హార్టికల్చరు అధికారి ఎ. దుర్గేష్, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి డాక్టర్ ఆర్సీ ఆనంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాబ్జి మృతి ఉపాధ్యాయ రంగానికి తీరని లోటు

విశాలాంధ్ర -ఏలూరు : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అకాల మరణం ఉపాధ్యాయ రంగానికి తీరని లోటని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యమాలలో చురుకుగా పాల్గొని ఉపాధ్యాయ హక్కుల కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమ్మె సందర్భంగా సంఘీభావం తెలిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారన్నారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపి భీమవరం వెళుతుండగా చెరుకువాడ వద్ద కారు ప్రమాదానికి గురై మృతి చెందటం బాధాకరమన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని, ప్రజా ఉద్యమాలకు ఆయన చేసిన కృషి సహకారం మరువలేనిదన్నారు. సాబ్జి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కోనాల సంతాపం : ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి వామపక్ష ఉద్యమాలకు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికలోకానికి తీరని లోటని సిపిఐ జిల్లా కార్య దర్శి కోనాల భీమారావు సంతాపం తెలిపారు. షేక్ సాబ్జీ మరణ వార్త తెలిసిన వెంటనే కోనాల సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సీహెచ్ రంగారావు తో కలిసి భీమవరం ప్రభుత్వాసుపత్రిలో సాబ్జీ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎం.సీతారాంప్రసాద్, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి తదితరులు సాబ్జీ మృతికి సంతాపం తెలిపి నివాళులర్పించారు.

ఏఐటీయూసీ సంతాపం

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అకాల మరణానికి ఏఐటీయుసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. సాబ్జి మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎఐటీయుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఏలూరు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు కే కృష్ణమాచార్యులు, అప్పలరాజు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

కామవరపుకోట సిపిఐ సమితి సంతాపం : ఎమ్మెల్సీ సాబ్జి మృతికి సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, సహాయ కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. పలు ఉద్యమాలకు నాయకత్వం వహించి వారి హక్కుల సాధన కోసం అంకితభావంతో సేవలందించారని కొనియాడారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు మేనుగుల దుర్గారావు, జి. సత్యనారాయణ, టి రాములమ్మ, భూ పోరాట ఉద్యమ నేతలు గదుల సత్యనారాయణ, పి బాలాజీ, నల్లమోతుల శ్రీనివాసరావు, తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

సాబ్జి మృతి విచారకరం : ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, కార్మిక వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి విచారకరమని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తోర్లపాటి బాబు అన్నారు. షేక్ బాబ్జి విద్యార్థి దశ నుంచే వామపక్ష భావజాలంతో పోరాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా ఎన్నికై ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంలో దిట్ట అన్నారు. ఆయన మృతికి సంతాపాన్ని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పెన్షన్ పెంచాలని వినతి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : విభిన్న ప్రతిభావంతులకు ,వికలాంగులకు , వృద్ధులకు ఇస్తున్న పెన్షన్ 3 వేల రూపాయల నుండి 7 వేల వరకు పెంచాలని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగపతి దేవి పేట గ్రామంలో సచివాలయం వద్ద సచివాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవ సమాజంలో సంపద సృష్టికర్తలైన పలు వృత్తుల వారికి,ఇతర పేదలకు, కార్మికులకు, రైతులకు, సేవా రంగాలలో పనిచేస్తున్న వారికి రిటైర్మెంట్ కాలమంటూ లేదని, పలు జీవన రంగాలలో అలుపెరగక శ్రమించిన కార్మిక, కర్షక, నిరుపేద, బడుగు బలహీన వర్గాల వారికి వృద్ధాప్యంలో గౌరవప్రదంగా జీవించడానికి తగినంత పెన్షన్ అందించాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలు పై ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం వృద్ధులకు,వికలాంగులకు, ట్రాన్స్ జెండర్లకు అందజేస్తున్న పెన్షన్ 6 వేలకు పెంచాలని శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కు చంద్రం, గుదే శ్రీని వాస్, గుదే నరసయ్య, తేలే దుర్గారావు,బెజ్జంకి ప్రసాద్,ఇళ్ల రామలక్ష్మి, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టం రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఏలూరు: సన్న, చిన్న కారు రైతులకు నష్టం వాటిల్లే ఏపీ భూహక్కుల చట్టం 27/2023ను తక్షణమే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలని రెవెన్యూ అధికారుల పరిధిలో కాకుండా సివిల్ కోర్టుల పరిధిలోనే భూ వివాదాలకు సంబంధించిన కేసులు పరిష్కరించబడాలని ఆయన కోరారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/2023 వల్ల నష్టపోయేది పేద ప్రజలేనని బండి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. పేద ప్రజలకు సన్న సన్న కారు రైతులకు నష్టం జరిగే ఏపి భూ హక్కుల చట్టం 27/2023 ను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా భూస్వామ్య వ్యవస్థను తీసుకొని రావడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని అందులో భాగంగానే ఏపి భూ హక్కుల చట్టం చేయబడిందని పేద ప్రజలను భూములకు దూరం చేసే విధంగా ప్రభుత్వాలు విధానాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న పేద ప్రజ సామాన్య రైతుల వ్యతిరేక విధానాన్ని ప్రజలు అర్థం చేసుకొని తిప్పి కొట్టాలని ఆయన కోరారు.

రూ. 26,000 వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు : వేతనం పెంచాలని తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ముందుగా వేలేరుపాడు అంబేద్కర్ సెంటర్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు కోయిదా, వేలేరుపాడు పీహెచ్‌సి పరిధిలోని ఆశాలు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లని ఆశలుగా గుర్తించాలని,10 లక్షలు ఎక్స్‌గ్రేషియా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించా లని, ప్రభుత్వ మెడికల్ మెటర్నరీ సెలవలు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ, ఆశ వర్కర్ల మండల కార్యదర్శిలు కారం దారయ్యా, బాడిశ రాము, కారం కూమారి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర మధు, కరటం సీతామహాలక్ష్మి, మిరియాల సింధూర, తోండ రాజేశ్వరి, కరటం నాగమణి, అంగిరేకుల వెంకటలక్ష్మి, ఇటుకల సుజాత, సోయం విజయ, పిట్టా సీత, దాసరి రేవతి, పదం మేరీ, వుకే శాంతి, మిరియాల సీత, సోడే సీతమ్మ, పోడియం ముక్కమ్మ, గుజ్జా శారద తదితరులు పాల్గొన్నారు.

నాల్గో రోజుకు చేరిన నిరవధిక సమ్మె

విశాలాంధ్ర - వేలేరుపాడు : అంగన్వాడి వర్కర్స్, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారంతో నాల్గో రోజుకు చేరుకుంది. ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో వేలేరుపాడు అంబేద్కర్ సెంటర్లో సమ్మె చేస్తున్న విషయం విధితమే. మండలంలోని 56 ప్రధాన సెంటర్లు 16 మినీ సెంటర్ లకు చెందిన అంగన్వాడీలు, హెల్పర్లు సమ్మె చేస్తున్నారు. తమ వేతనం పెంచడంతోపాటు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు ఆశా వర్కర్లు, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్, మిడ్ డే మీల్స్ సిబ్బంది సంపూర్ణ మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాడిస రాము, ఏఐటీయూసీ మండల కార్యదర్శి కారం ధారయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు సిఐటియు జిల్లా నాయకులు మడివి దుర్గారావు, అంగన్వాడి యూనియన్ నాయకులు కౌలూరి సైదా, చందా రమాదేవి, ఎస్.లత, పి.రామ, కె.వెంకటలక్ష్మి, కె. నాయోమి, పి. చంద్రకాంత, సుశీల, ఆశ నాయకులు కారం కుమారి, కరటం సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు ప్రజలు సహకరించాలి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన సమ్మెకు ప్రజలు, ఉద్యోగులు, సహకరించాలని అఖిలపక్ష పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు విజ్ఞప్తి చేశాయి. శుక్రవారం స్థానిక ధర్మన్న స్మారక భవనంలో అఖిలపక్ష ప్రజాసంఘాల సమావేశం ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కె.వి. రమణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా అంగన్వాడీలు వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటీ ఇవ్వాలని,రిటైర్మెంట్ సౌకర్యాలు కల్పించాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైనదని అన్నారు. వారి సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం చేస్తున్న అణచివేత విధానాన్ని ఖండించారు. అంగన్వాడీలు సాగిస్తున్న ఆందోళనకు మద్దతుగా డిసెంబర్ 19 మంగళవారం జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించాలని అఖిలపక్ష పార్టీ ప్రజా సంఘాలు నిర్ణయించాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జెవి రమణ రాజుసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, జిల్లా నాయకుడు పోరండ్ల శ్రీనివాస్, సిపిఎం నాయకుడు చల్లారి మాణిక్యాలరావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ మేకా ఈశ్వరయ్య, కాంగ్రెస్ పార్టీ నుండి ముప్పిడి శ్రీను, ప్రగతిశీల అంగన్ వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు వి. శిరోమణి, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వెట్టి సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

సాబ్జి భౌతిక కాయానికి కలెక్టర్ నివాళులు

విశాలాంధ్ర -భీమవరం టౌన్: చెరుకు వాడలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి చెందారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఎమ్మెల్సీ సాబ్జి మృతదేహాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్‌పి యు.రవి ప్రకాష్,జెసి రామ్ సుందర్ రెడ్డి, పూల మాల వేసి నివాళులర్పించారు. సిపిఐ, సిపిఎం నాయకులు కోనాల భీమారావు, బలరాం పలువురు యుటిఎఫ్ నాయకులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పెంటయ్య

విశాలాంధ్ర-ఏలూరు: ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పోటేలు పెంటయ్య ఎన్నికయ్యారు. ఈనెల 13న నంద్యాల జిల్లా డోన్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర సదస్సులో పోటేలు పెంటయ్యను రాష్ట్ర అధ్యక్షు లుగా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా పెంటయ్య మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మేకలు గొర్రెలు పెంచుకుంటూ జీవనం సాగిస్తున్న పెంపకం దారుల విషయంలో రాష్ట్రప్రభు త్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు మేకలు పెంచుకునే వారి కోసం ఏర్పాటు చేసిన సొసైటీలు సక్రమంగా పనిచేయ టం లేదని, వాటి అభివృద్ధికి నిధులు కేటాయింపులు అరకొరగా ఉన్నాయని పెంటయ్య తెలిపారు.రాష్ట్రంలో గొర్రెలు,మేకలు పెంచుకునే వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరిగేలాగా తాను కృషి చేస్తానని పెంటయ్య తెలిపారు.

హక్కుల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

విశాలాంధ్ర -భీమవరం: ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఐఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు, భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వి.రమణ డిమాండ్ చేశారు. భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తు భీమవరం బార్ అసోసియేషన్ ఇండియన్ అసోసియేషన్, ఇండి యన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ లాయర్స్ న్యాయవాదులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొత్త భు హక్కుల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రజల ఆస్తులపై రెవెన్యూ శాఖకు పెత్తనమేమిటని ప్రశ్నించారు. కొత్త చట్టం ప్రకారం వివాదస్పద ఆస్తులు న్యాయస్థానాల్లో కాకుండా తహశీల్దార్ కోర్టు, ఆర్డీఓ కోర్టుల్లో తేల్చుకోవడం ఎన్నో సమస్యలకం దారితీస్తుందని, పాత చట్టాన్నే కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ కార్యదర్శి పాక రమేష్, ఉపాధ్యక్షులు బట్టుమల్లి కృష్ణ, ఉండవల్లి రమేష్ నాయుడు, కాస్ట్రో, సూర్యనారాయణ, గిరి, రాఘవేంద్రరావు, రాజు, మేకా శివ తదితరులు పాల్గొన్నారు.

27 నుండి మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-తణుకు: మునిసిపల్ కార్మిక సంఘాల సంయుక్త కార్యచరణ కమిటీ (జేఏసీ) పిలుపుమేరకు ఈనెల 27 నుంచి తలపెట్టిన మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె నోటీసును శుక్రవారం సిపిఐ పట్టణ కార్యదర్శి, మున్సిపల్ ఒప్పంద కార్మికుల సంఘం తణుకు శాఖ అధ్యక్షులు బొద్దాని నాగరాజు మునిసిపల్ అధికారి చిప్పాడ శ్రీనివాసరావుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపచేయాలన్న కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ఆయన వెంట మునిసిపల్ ఒప్పంద కార్మికుల సంఘం తణుకు శాఖ నాయకులు జి. వెంకటేష్, బంగారు లక్ష్మి, గిద్దా అన్నపూర్ణ, అజ్జి శివ పార్వతి, బి. నూకరాజు, ఎం. ముత్తయ్య, ఎం. లక్ష్మి, ఎం. గోవిందరాజు, కె. నాగరాజు తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె జయప్రదం చేయండి

విశాలాంధ్ర-చింతలపూడి: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ నెల 27వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూని యన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు కూన పాముల విగ్నేష్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యా లయం వద్ద ఏఐటి యుసి అనుబంధం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం కమిషనర్ ఎన్. రాంబాబుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విగ్నేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటియుసి, వైఎస్ఆర్టియు, టీఎన్ఎస్యూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈనెల 27వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తొర్లపాటి బాబు మాట్లాడుతూ చింతలపూడి నగర పంచాయతీలో పనిచేస్తున్న 72 మంది మున్సిపల్ కార్మికులను ఆప్కాసులో చేర్చాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు వెలగాడ అనురాధ, ఒడిత్య బాలు, శ్రీరామ్, వెంకటయ్య, బి. రాజేష్, బి. సరోజినీ, నాగమణి, సంధిపం చిన్నయ్య, గంధం రాజేష్, తదితరులు, పాల్గొన్నారు.

అంగన్వాడీల మానవహారం

విశాలాంధ్ర-నూజివీడు టౌన్: అంగన్వాడిల న్యాయమైన సమస్యల పరిష్కారానికి నూజివీడు లో నాలుగో రోజు సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రక్కన నిరవధిక సమ్మె కొనసాగింది. సమ్మెలో భాగంగా నూజి వీడు శ్రీనివాస సెంటర్‌లో మానవ హారం చేసి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పరి ష్కారం, న్యాయమైన డిమాండ్ల కోసం వెనక్కు తగ్గేదే లేదని, ప్రభుత్వం దిగి వచ్చేవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలలో సచివాల యం సిబ్బంది, వాలంటీర్స్ తాళాలు పగలగొట్టడాన్ని తీవ్రంగా ఖండిం చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి. రాజు మాట్లాడుతూ అంగన్వాడిలకు పెండింగ్ లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 టీ ఏ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆర్ క్రిస్టియన్ అమ్మ, జిల్లా నాయకు రాలు సిహెచ్ విజయదుర్గ, ఆర్ విజయలక్ష్మి, సిఐటీయు అంగన్వాడి నూజివీడు ప్రాజెక్టు అధ్యక్షులు ఏదిరేసి.ఆదిలక్ష్మి, మణి, పద్మ వసుంధర, జ్యోతి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అప్పలరాజు క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర-కామవరపుకోట: అంగన్వాడి వర్కర్ల పట్ల చులకనగా మాట్లాడిన మంత్రి సిదిరి అప్పలరాజు క్షమాపణ చెప్పాలని ఏఐటీయూసీ చింతలపూడి ఏరియా గౌరవాధ్యక్షులు టీవీఎస్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న సమ్మెకు వ్యతిరేకంగా అంగన్వాడి సెంటర్ తాళాలు పగలగొట్టి అంగన్వాడి కేంద్రాలను తెరవటం సరైన చర్య కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ వర్కర్స్ కు నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని ఆందోళన చేయటం నేరమా అని ప్రశ్నించారు. మంత్రి అప్పలరాజు క్షమాపణ చెప్పకపోతే భవిష్యత్తులో పోరాటాల రుచి చూపిస్తామని హెచ్చరించారు.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

దీని యొక్క కార్పొరేట్ కార్యాలయం: కనకియా వాల్ స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నెం.501,502, 511,512, అంధేరి-కుర్లా రోడ్డు, చాకల, అంధేరి,ఈస్ట్, ముంబయి, మహారాష్ట్ర-40093.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ద యాక్ట్")& ద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002 ("ద రూల్స్")లోని నిబంధనల ప్రకారం

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) యొక్క అధీకృత అధికారి పైన పేర్కొన్న యాక్ట్ ప్రకారం మరియు సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2)తో పాటు చదవవలసిన రూల్ 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీ చేశారు, సదరు నోటీసులో దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు దిగువ పేర్కొన్న మొత్తాన్ని ఈ నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని సదరు నోటీసులో కోరడం జరిగింది. దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు ఉద్దేశపూర్వకంగా నోటీసుల యొక్క బట్వాడాను తిరస్కరిస్తున్నారని దిగువ సంతకందారు భావిస్తున్నారు, ఇందుమూలంగా నోటీసు యొక్క సర్వీస్ అఫెక్టేషన్ మరియు ప్రచురణ ద్వారా నిబంధనలకు అనుగుణంగా ప్రభావితం చేయబడుతున్నదని తెలియజేయనైనది. డిమాండ్ నోటీసులోని వివరాలు దిగువ విధంగా చూపబడినవి.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు అస్తి యజమానులు	సెక్యూర్డ్ అస్తి యొక్క వివరాలు/ తనఖాపెట్టిన అస్తి వివరాలు	డిమాండ్ నోటీసులోని సెక్షన్ 13(2)ప్రకారం నోటీసు జారీ తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం
1.	లోన్ అకౌంట్ నెంబర్: 1) ముంగర నరేష్, తండ్రి: ముంగర గోవర్ధన (రుణగ్రహీత), ఇంటి నెం.1-77, డాక్టర్ మీరా స్ట్రీట్, గుడివకలంక గ్రామం, ఏలూరు మండలం, వెస్ట్ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534004. వాణిజ్య కార్యకలాపాలు కొనసాగుతున్న ప్రదేశం: మెసర్స్ మహాదేవ్ ఆక్వా ఫీడ్స్ అండ్ సీడ్స్, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని పేరు: శ్రీ ముంగర నరేష్, డోర్ నెం.1-170, కెనరా బ్యాంక్ పక్కన, గుడివకలంక గ్రామం, ఏలూరు మండలం, వెస్ట్ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534004. [illegible]	మొదటి ఐటెమ్ డాక్యుమెంట్ 8724/2017: విస్తీర్ణం 134చ.గ. సైట్ ఆర్సీసీ సైకప్పుతో కూడిన నిర్మాణం ఆర్ఎస్ నెం.350, దగ్గరలో ఉన్న డోర్ నెం.1-77/ఏ డాక్యుమెంట్ అస్సెస్‌మెంట్ నెం.38, న్యూ అస్సెస్‌మెంట్ నెం.39, న్యూ డోర్ నెం.1-77 హౌస్ ట్యాక్స్ రిసీట్, ఏలూరు మండలం, గుడివకలంక గ్రామ పంచాయతీ& గ్రామం, ఏలూరు సబ్-రిజిస్ట్రార్, వెస్ట్ గోదావరి జిల్లా. దీని యొక్క హద్దులు: తూర్పు: శివపుకొండలు మరియు ఇతరుల యొక్క నివాసం-39.6అడుగులు, దక్షిణం: రాజవీధి-30.0అ. , పడమర: ముంగర జగపతి రావు-39.0 అ., ఉత్తరం: రెండో పార్టీ-30.6అ. యొక్క సైట్. రెండో ఐటెమ్ డాక్యుమెంట్ 8725/2017: విస్తీర్ణం 160చ.గ. సైట్ ఆర్సీసీ సైకప్పుతో కూడిన నిర్మాణం ఆర్ఎస్ నెం.350, నిర్మాణం ఉన్న ప్రదేశం: ఏలూరు మండలం, గుడివకలంక గ్రామ పంచాయతీ& గ్రామం, ఏలూరు సబ్-రిజిస్ట్రార్, వెస్ట్ గోదావరి జిల్లా, దీని యొక్క హద్దులు: [illegible]	14-12-2023, రూ.28,01,461/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల ఒక వేయి నాలుగు వందల అరవై ఒకటి మాత్రమే) తేది:13-12-2023, ఎన్‌పిఏ తేది:04-11-2023

[illegible]

తేది:16-12-2023 ప్రదేశం: ఏలూరు

సం/- అధీకృత అధికారి ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

మహారాజశ్రీ నూజివీడు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో యస్.ఓ.పి.నెం. 4/2023

బిట్వీన్:
1. దంతినపల్లి అనే దంతెనపల్లి బైన్సీ,
2. దంతినపల్లి అనే దంతెనపల్లి మేరీ,
3. దంతినపల్లి అనే దంతెనపల్లి మేఘన
(1 టు 3 వారలు మైనర్లు అయినందున అమ్మమ్మగారైన చౌటపల్లి సంపూర్ణమ్మ)

\- పిటీషనర్స్

మరియు

The Branch Manager,
Bank of Baroda, Nuzvidu Branch

.....రెస్పాండెంట్

యిందు మూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, పై పిటీషన్‌లోని పిటీషనర్స్ తండ్రి గారైన దంతినపల్లి అనే దంతెనపల్లి అరుణ్‌కుమార్ ది.29-5-2020వ తేదీన ఇంటెస్టేటుగా మరణించియున్నారు. సదరు దంతినపల్లి అనే దంతెనపల్లి అరుణ్‌కుమార్‌కు పిటీషనర్స్ మరియు పిటీషనర్స్ తల్లి అయిన లక్ష్మి ముఖ్యవారసులు అయివున్నారు. సదరు అరుణ్‌కుమార్ మరియు అతని భార్య లక్ష్మిలకు పైన తెలిపిన 1టు3 పిటీషనర్స్ మాత్రమే ముఖ్య వారసులు అయివున్నారు. సదరు లక్ష్మి గారు ఆమె జీవితకాలంలో బ్యాంక్ ఆఫ్ బరోడా, నూజివీడు బ్రాంచ్ నందు సేవింగ్ అకౌంట్ కలిగి, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమాయోజన (పియంజెజెబివై) ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొని, ఆమె భర్త అయిన అరుణ్‌కుమార్ గారిని నామిని వుంచియున్నారు. కానీ సదరు లక్ష్మి గారికి పూర్వమే వారి భర్తగారు అరుణ్‌కుమార్ మరణించియున్నందున సదరు పై తెలిపిన 1 టు 3 పిటీషనర్స్ మాత్రమే లక్ష్మి గారి ముఖ్య వారసులైయుండి, సదరు ఇన్సూరెన్స్ మొత్తము పొందుటకు హక్కు కలిగియున్నారు. కావున 1టు3 పిటీషనర్స్ వారి తల్లి గారైన లక్ష్మి గారి యొక్క ముఖ్య వారసులుగా డిక్లేర్ చేయవలసినదిగాను మరియు సదరు ఇన్సూరెన్స్ పాలసీల సొమ్ము అయిన రూ.2,00,000/-లు బ్యాంక్ వారి వద్ద నుండి పొందు నిమిత్తముగా 1టు3 పిటీషనర్స్ పేరున సక్సెషన్ సర్టిఫికెట్ మంజూరు చేయవలసినదిగా, యిందలి పిటీషనర్స్ శ్రీ కోర్టు వారి వద్ద పై నెంబరు సక్సెషన్ ఓ.పి. దాఖలు చేసియున్నారు. సదరు పైన తెలిపిన పిటీషనర్స్ పేరున సక్సెషన్ సర్టిఫికెట్ మంజూరు చేయుటలో ఎవరికైననూ ఏమైననూ అభ్యంతరములు వున్నయెడల ది.19-01-2024వ తేదీన ఉదయం 10.30 లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెనసినదిగా కోరడమైనది. లేనిచో పైన తెలిపిన 1టు3 పిటీషనర్స్ సదరు మరణించిన శ్రీ దంతినపల్లి అనే దంతెనపల్లి అరుణ్‌కుమార్ గారి వారసులుగా భావించి, కోర్టువారు తగు ఉత్తర్వులను జారీచేయగలరని తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

నూజివీడు, తేది:14-12-2023

నక్కనబోయిన మురళీకృష్ణ పిటీషనర్స్ తరఫున న్యాయవాది సెల్: 8008298419

ఒరిజినల్ పాసుపోర్టు పోయినది

వెలగపల్లి ఏసు, S/O. వెలగపల్లి జేమ్స్, డో.నెం: 1-70/2రు, చినపేట, హరిజనపేట, జల్లికాకినాడ (గ్రా), గణపవరం(మం), పశ్చిమగోదావరి జిల్లా., నేను ది. 11-12-2023వ తేదీన నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు నెం: R7200387ను బిరాక్సు తీయునిమిత్తం ఒక బ్యాగులో పెట్టుకుని మా స్వగ్రామం జల్లి కాకినాడ నుండి గణపవరం పట్టణానికి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా మార్గమధ్యంలో నదరు నా ఒరిజినల్ పాసుపోర్టు పెట్టిన బ్యాగ్ జారి పడిపోయినది. నేను మరలా మార్గమధ్యంలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ ఎంత వెదికినా నా యొక్క ఒరిజినల్ పాసుపోర్టు గల బ్యాగ్ దొరకలేదు. నా ఒరిజినల్ పాసుపోర్టు దొరికిన వారు పైన ఉదహరించిన అడ్రసులో అందచేయ ప్రార్థన.

ముదినేపల్లిలో అంగన్‌వాడీల వంటా-వార్పు

విశాలాంధ్ర-ముదినేపల్లి : అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోరుతూ చేపట్టిన సమ్మె 4వ రోజుకు చేరుకున్నాయి.

ఈ సందర్భంగా ముదినేపల్లి రెవెన్యూ కార్యాలయ సమీపంలో సమ్మె శిబిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు వంటా-వార్పు చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కొడాలి వినోద్, వీరమల్లు నరసింహారావు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తుండగా ప్రభుత్వం సమస్య పరిష్కరించడానికి చొరవచూపకుండా మొండి వైఖరిని ప్రదర్శించడం శోచనీయమన్నారు. . అనంతరం తహసీల్దార్ కే. శ్రీనివాస్, ఎంపీడీవో పి.మల్లేశ్వరికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మినంపాడు సర్పంచ్ దారం సుధా, కంతేటి పద్మ, అంగన్వాడి ప్రతినిధులు సొంగా మణి, సూరపనేని అరుణ, బండి పద్మ, గూట్ల రిబ్కా, పి. భవాని, పి. రత్నతులసి, టి భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, జి. జ్యోతి, అంగనవాడి కార్యకర్తలు , సహాయకులు పాల్గొన్నారు.

దేవుని ప్రేమ గొప్పది

విశాలాంధ్ర- పెంటపాడు: దేవుని ప్రేమ గొప్పదని, దేవుడిని హృదయ పూర్వకంగా ఆరాధించి దేవుని దీవెనలు పొందాలని దైవజనురాలు పొట్ల స్వాతి అన్నారు. కె. పెంటపాడు గ్రామంలో కల్వరి మహిమ స్వస్థత శాల వద్ద క్రిస్మస్ వేడుక జరిగింది. ముఖ్య అతిథులుగా దైవజనులు తాడేపల్లిగూడెం బైబిల్ కాలేజీ డైరెక్టర్ రొక్కాల నాగ బుజ్జి , బైబిల్ కాలేజీ రిజిస్ట్రార్ ఆశీర్వాదంలు మాట్లాడుతూ దేవుని యందు భయభక్తులతో ఉండాలని అన్నారు.కె. పెంటపాడు ఎంపీటీసీ , వైకాపా నాయకులు పొట్ల ఏడుకొండలు నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. దైవజనురాలు మద్దుకూరి రోజా, స్థానిక సంఘ విశ్వాసులు క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించండి

విశాలాంధ్ర-కాళ్ల : మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల సారధ్యంలో రానున్న ఎన్నికల్లో తెదేపాను అధికారంలోకి తీసుకు రావాలని ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. బాబుతో నేను, ఇంటింటికి రాంబాబు, భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమంలో తన సొంత గ్రామమైన కాళ్లకూరులో పాల్గొన్నారు. ముందుగా రోడ్డు ప్రమాదంలో హఠాన్మరణం పొందిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి మేనిఫెస్టో 6 గ్యారంటీలను వివరిస్తూ రానున్న కాలంలో తెలుగుదేశాన్ని అధికారంలో తీసుకురావాలని ఆయన కోరారు. గ్రామాల్లో నీటి సమస్య అధికంగా ఉందని 2018లో టిడిపి నిధులు ఇచ్చినా దాన్ని సద్వినియోగం చేసుకోలేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేగేసిన సత్యనారాయణ రాజు, అడ్డాల గణపతిరాజు, అడ్డాల వెంకటరాజు, వేగేస్నా రామ్మూర్తి రాజు, దావులూరి కరుణమ్మ, ఐజయ్య, బుంగ దానియేలు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మెకు జనసేన సంఘీభావం

విశాలాంధ్ర -భీమవరం: అంగన్వాడీ టీచర్స్ తమ సమస్యలపై చేస్తున్న సమ్మెకు జనసేన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికల పూడి గోవిందరావు శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి టీచర్ల సమస్యలు ప్రభుత్వం గాలికి వదిలేసిందని రాన్నున రోజుల్లో బటన్ నొక్కే జగన్ ప్రభుత్వాన్ని సాగనంపాలని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకర రవి, భీమవరం మండల అధ్యక్షులు మోకా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-వీరవాసరం: సంక్షేమ సారథి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఒక్కరేనని ఎఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, మండల కన్వీనర్ కడలి ధర్మారావు అన్నారు. మండలంలోని తోలేరు సచివాలయం పరిధిలో వైసీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. కన్వీనర్ ధర్మారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గత నాలుగున్నరేళ్లలో 99 శాతం పైగా అమలు చేశారని అన్నారు. జేసిఎస్ కన్వీనర్, మాజీ జడ్పిటిసి మానుకొండ ప్రదీప్ మాట్లాడుతూ పేదల అభివృద్ధే వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఉప సర్పంచ్ బోగిరెడ్డి శ్రీను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన నూటికి నూరుశాతం అందించారన్నారు. పలువురు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అవినీతి అక్రమాలు లేని పరిపాలన చేస్తున్నారన్నారు. అనంతరం సచివాలయం పరిధిలో అమలు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారుల సంఖ్యను ఎంత మేరకు లబ్ధి పొందారో వివరిస్తూ బోర్డును, వైసీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు చుండూరి ముసలయ్య, ఎఎంసి డైరెక్టర్ లు మతల కాశీ, పాలమూరి బిల్ రాజు, సర్పంచ్ లు వీరవల్లి శ్రీనివాస్, చికిలే మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సేవా సంస్థల వారు ముందుకు రావాలని కొయ్యలగూడెం మానవతా శాఖ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పేర్కొన్నారు. మండలంలో అచ్యుతాపురం గ్రామపంచాయతీ పరిధి శ్రీరంగపట్నం గ్రామంలో మానికల నాగేశ్వరరావు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదవశాత్తు కాలిపోవడంతో ఇంటిలోని నగదు, బంగారం, గృహోపకరణాలు, దుస్తులు, మొత్తం కాలి బూడిద అవ్వడం జరిగింది.విషయం తెలుసుకున్న కొయ్యలగూడెం మానవతా సంస్థ సభ్యులు కట్టుబట్టలతో ఉన్న నాగేశ్వరరావు కుటుంబానికి 25 కేజీల బియ్యం, మూడు వేల రూపాయల నగదు అందజేశారు. అచ్యుతాపురం గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు కూడా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు బొమ్మ మోహనరావు, రామకృష్ణ, ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, స్వామి, చంటి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నమూనాల సేకరణ

విశాలాంధ్ర-దెందులూరు: తుపాను కారణంగా దెబ్బతిన్న ధాన్యాన్ని కేంద్ర బృందం సభ్యులు శుక్రవారం దెందులూరులో పరిశీలించారు. రాశుల నుంచి ధాన్యం నమూనాలను సేకరించారు. కేంద్రం బృందంలోని ఐజీఎంఆర్ఎస్ఐసాంకేతిక అధికారి డాక్టర్ బాసంత, ఎఫ్సీఐ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ టి.వెంకట సారథి ఉండగా, జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలను తెరిపించిన అధికారులు

విశాలాంధ్ర-లింగపాలెం: అంగన్వాడీలు నిరవధిక సమ్మెకు దిగడంతో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశం మేరకు ఎంపీడీవో ఆశీర్వాదం ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు కేంద్రాలను తెరిపించారు. కేంద్రాలకు ఉన్న తాళాలను పగలగొట్టి పిల్లలను కేంద్రాలకు తీసుకువచ్చారు. ఈ పిల్లలకు సమీపంలో ఉన్న పాఠశాలల్లో పౌష్టికాహారం పెట్టించారు. ఇదిలా ఉంటే అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరింది. బొబ్బిలి ఎమ్మెల్యే అంగన్వాడీల పట్ల చులకనగా మాట్లాడటానికి నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పలువురు తెదేపా నాయకులు పల్లి శ్రీను, యాళ్ల లీలా ప్రశాంతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ అంగన్వాడీ సిబ్బందికి మద్దతు తెలిపారు.

మరియ తల్లి ఆలయ ప్రతిష్ట

విశాలాంధ్ర-లింగపాలెం: అనపనేనివారిగూడెంలో ఆర్ సి ఎం పీఠాధిపతులు పొలిమేర జయరావ్ శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో నిర్మించిన మరియతల్లి ఆలయాన్ని ప్రతిష్ఠించారు. ఈ గ్రామంపై మరియ తల్లి కరుణ కటాక్షం ఉండాలని ఈయన ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువు ఏసురత్నం సంఘ పెద్దలు రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాబ్జి మృతితో ఉపాధ్యాయుల దిగ్భ్రాంతి

విశాలాంధ్ర-లింగపాలెం: ఎమ్మెల్సీ షేక్ సాబ్జి హఠాన్మరణం ఉపాధ్యాయ వర్గాల్లో దిగ్భ్రాంతికి గురి చేసింది. లింగపాలెం మండలంలోని ఉపాధ్యాయులు ఈయన మృతి చెందిన వార్తను తెలుసుకొని ఆయన నివాసానికి తరలి వెళ్లారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తున్న ఒక యోధుని మరణం కోలుకోలేనిదని వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు పేర్కొన్నారు. ఈయన మరణ వార్త తెలుసుకొని ఉపాధ్యాయులు పాఠశాలల్లో మౌనం పాటించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈయన చరిత్రను వివరించారు. ఎందరికో ఆదర్శంగా ఉన్న సాబ్జి లేని లోటును తీర్చలేనిదని ఇటువంటి నాయకులు అరుదుగా ఉంటారని మండలంలోని ఉపాధ్యాయ సంఘం నాయకులు లక్ష్మణ్, చలపతి, కుటుంబరావు, నాగేశ్వరరావు, సతీష్ ,నగరం శ్రీను తదితరులు పేర్కొన్నారు. మృత్యు వార్త తెలుసుకున్న పలువురు ఉపాధ్యాయులు కంటతడి పెట్టారు.

అంగన్వాడీల సమ్మెకు బాబ్జి మద్దతు

విశాలాంధ్ర - పెంటపాడు: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంపై వ్యతిరేకంగా అంగన్వాడీలు సమ్మెకు పిలుపునివ్వడంతో తాడేపల్లి గూడెం నియోజకవర్గం తెదేపా ఇన్‌చార్జి వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) పెంటపాడులో అంగన్వాడీలు చేస్తున్న ధర్నాలో పాల్గొని వారికి సంఘీభావంగా మద్దతు తెలిపారు. వలవల బాబ్జి మాట్లాడుతూ,వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర ఏళ్ళు దాటినా అంగన్వాడీలను పట్టించుకోలేదని,2019 ఎలక్షన్‌కు ముందు అంగన్వాడీలు తన అక్క చెల్లెలు అంటూ, అధికారంలోకి రాగానే మీ స్థితి గతులు మార్చేస్తానని, తెలంగాణ కన్నా జీతం రూ.1000 ఎక్కువ ఇస్తానంటూ ముఖ్యమంత్రి జగన్ నమ్మబలికారని, అధికారంలోకి వచ్చాక మాత్రం అక్కా చెల్లెలు శత్రువులయ్యారని అన్నారు. ఈ ధర్నా లో తెదేపా నాయకులు కిలపర్తి వెంకట్రావు,దాసరి అప్పన్న, పోతుల అన్నవరం, గంధం సతీష్,నల్లమిల్లి గోపిరెడ్డి, ముప్పిడి రమేష్,పసలపూడి రాంబాబు, కొల్లూరి నాగరాజు, వల్లేపల్లి గోపాలకృష్ణ, పుట్ట రమేష్,పోతురాజు సత్యనారాయణ, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

సాబ్జీ మృతికి డిప్యూటీ సీఎం తీవ్ర దిగ్భ్రాంతి

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం : ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏలూరులో అంగన్వాడీల ఉద్యమంలో పాల్గొని భీమవరం వస్తూ మార్గం మధ్యలో ఉండి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై ఎమ్మెల్సీ షేక్ సాబ్జి శుక్రవారం మృతికి గురయ్యారు. ఈ సమాచారం తెలుసుకున్న డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఎమ్మెల్సీ సాబ్జి మృతి చెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయ్యారు. ఆయన మృతి ఉపాధ్యాయ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. సాబ్జి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

అంగన్‌వాడి కార్యకర్తలకు జనసైనికుల మద్దతు

విశాలాంధ్ర-పెనుగొండ: పెనుగొండ పట్టణంలోని పార్కు వద్ద నాలుగు రోజులుగా తమ న్యాయమైన కోరికలు తీర్చాలంటూ నిరసన దీక్షలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు పెనుగొండ మండల జనసేన పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది దీంతో దీక్ష చేస్తున్న అంగన్వాడి హెల్పర్స్ సిబ్బందితో కలిసి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు దీక్షలో కూర్చున్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు కొండవీటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కాలంలో ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర ధరలు అనేక రెట్లు పెరిగాయి. కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

హామీని అమలు చేయమంటే తాళాలు బద్దలు కొడతానంటారా?

విశాలాంధ్ర-చాట్రాయి : 2019 ఎన్నికల ప్రచారంలో జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని శాంతి యుతంగా సమ్మె చేస్తుంటే అంగన్వాడీ కేంద్రాల తాళాలు బద్దలు కొట్టమని ప్రభుత్వం ఆదేశించడం అత్యంత దుర్మార్గమైన ఆలోచన అంటూ తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మండిపడ్డారు. గత నాలుగు రోజుల నుండి కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లకు ఆయన సంఘీభావం తెలియజేశారు. పిచ్చుకలపై బ్రహ్మాస్త్రాలు వేసిన చందంగా అంగన్వాడీలను భయపెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించాలి

విశాలాంధ్ర- భీమవరం: వివిధ శాఖల ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకుని, విధులలో మంచి సేవలు అందించాలని జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు అన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి ఛాంబర్‌లో ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి, ఉద్యోగుల నుండి అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కార్యాలయంలో గాని, వ్యక్తిగతంగా ఇబ్బందులు ఉంటే విధులు సరిగ్గా నిర్వహించలేరని, గ్రీవెన్స్ ద్వారా సమస్యలు పరిష్కరించుకుంటే వారు స్వేచ్ఛగా పనిచేసి శాఖలకు మంచి పేరు తేగలరని ఆయన అన్నారు. శుక్రవారం నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో 03 దరఖాస్తులు అందాయన్నారు. గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో వైకెపి అప్పా రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సాబ్జీ అకాల మరణానికి నివాళులు

విశాలాంధ్ర - చాగల్లు : సాబ్జి అకాల మరణానికి చింతిస్తూ చాగల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం సంతాప సభ నిర్వహించారు. పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది సబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొద్దిసేపు మౌనం పాటించారు.

జలజీవన్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-పెరవలి : మండలంలోని అజ్జరం గ్రామంలో జలజీవన్ పథకం ద్వారా పైప్ లైన్ ఏర్పాటుకు శుక్రవారం పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుధా భూషన్ ఉప సర్పంచ్ సురేష్ రెడ్డి అంజనీరింగ్ అసిస్టెంట్ సాయి, వాలంటీర్లు పాల్గొన్నారు.

17న ప్రత్యేక రేషన్ పంపిణీ

విశాలాంధ్ర - చాగల్లు : అనివార్య కారణాలతో రేషన్ తీసుకోలేని లబ్ధిదారులు ఆయా సచివాలయాల్లో ఈ నెల 17వ తేదీన నిర్వహించే ప్రత్యేక రేషన్ పంపిణీ నుంచి సద్వినియోగం చేసుకోవాలని చాగల్లు తహసీల్దార్ కె. రాజ్యలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డుదారులు 17వ తేదీ మధ్యాహ్నం ఆయా సచివాలయాల్లో సరుకులను అందిస్తానన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులకు జనసేన అండ

విశాలాంధ్ర - పి గన్నవరం : పి గన్నవరం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద న్యాయ పరమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ నిరసన చేపడుతున్న అంగన్వాడీ ఉద్యోగులకు పి గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు శుక్రవారం అండగా నిలిచారు. ఈ మేరకు అంగన్వాడీ ఉద్యోగులకు మద్దతు తెలిపిన జనసేన పార్టీ నాయకులు వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు తమ వంతు పోరాటాన్ని సాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి మద్దా చంటిబాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అన్నాబత్తుల అనుబాబు, యల్లమెల్లి చిట్టిబాబు అంగన్వాడి ఉద్యోగుల సమస్యలపై వారి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాధనాల జెడి, యల్లమెల్లి కృష్ణవేణి, ఆదిమూలం సూరయ్య కాపు, తాటికాయల శ్రీనివాస్, పోతు కాశి, సుంకర నందు, నేరేడుమిల్లి రఘు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర - ముమ్మడివరం : నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ సెంటర్లో మోర్త ఆనందరావుకు చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైంది మంటలను ఆర్పేందుకు స్థానికులు పక్కనే ఉన్న కళాశాల విద్యార్థులు ప్రయత్నించినప్పటికీ మంటలను అదుపు చేయలేకపోయారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. కానీ అప్పటికే ఇల్లు మొత్తం పూర్తిగా కాలిపోయింది. తన కుమార్తె వివాహం కోసం దాచి ఉంచిన 1,50,000 వేల రూపాయలు, దుస్తులు, ఇంటి దస్తావేజులు, ఇతర సామాగ్రి కాలిపోవడంతో కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

విశాలాంధ్ర-కొవ్వూరు : తెలుగు ప్రజల మనోభావాలను ఎలుగెత్తిచాటి, అత్మబలిదానంతో ఆంధ్ర రాష్ట్రం సాధించిన మహా మనిషి పొట్టి శ్రీరాములు అని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మద్దుల సోమరాజు అన్నారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి సందర్భంగా మెయిన్ రోడ్డు, కళ్యాణ మంటపం వద్ద పూల మాలలువేసి మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమ రాజు మాట్లాడుతూ అమరజీవి పేరిట స్మృతి వనం ఏర్పాటు చేయాలని,పొట్టి శ్రీరాములుకు భారత రత్న అవార్డు ఇవ్వాలని, అప్పుడే ఆయన త్యాగానికి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు మద్దుల సత్య నారాయణ, కార్యదర్శి నాళం శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు కొల్లేపర శ్రీను, నవ నిర్మాణ కమిటీ చైర్మన్ వలివేటి ప్రసాద్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కక్కిరాల సోమయ్య, వంకాయల శివ రామ కృష్ణ, పాలెపు రాజ్ కుమార్, కోట్ల రేవంత్, కాకి సూరిబాబు తది తరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర - సీతానగరం: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సింగవరం గ్రామ టిడిపి సర్పంచ్ అన్నారు. మండలంలోని రెవెన్యూ కార్యాలయం వద్ద అంగన్వాడీల నాలుగో రోజు దీక్షకు మద్దతు తెలిపారు టిడిపికి చెందిన సింగవరం సర్పంచ్ సంగన చినపోసియ్య, పుక్కల శ్రీను. ఈ సందర్భంగా చిన పోసియ్య మాట్లాడుతూ సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీలకు 25వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే వారికి ప్రభుత్వ పథకాలను వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలలో అంగన్వాడీలు మాత్రమే సర్పంచులకు గౌరవం ఇచ్చేవారని అన్నారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. డిమాండ్ల సాధనకై అంగన్వాడీలు మద్దతుగా తాము నిలబడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద వంట పాత్రల పంపిణీ

విశాలాంధ్ర - మామిడికుదురు : రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందరూ వినియోగించుకోవాలని మామిడికుదురు ఎంపీపీ కుసుమ వనజ కుమారి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఈదరాడ గ్రామంలోని సిద్ధార్థ పేట, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా నాణ్యమైన వంట పాత్రల పంపిణీ కార్యక్రమం పేరెంట్ కమిటీ చైర్మన్ కుసుమ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుట్టుగుళ్ళ లక్ష్మీ రమేష్ బాబు, ఎంపిడివో కుసుమ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎస్ శ్రీరామ్, షబ్బీర్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి పివిఆర్‌కె రాజు, పేరెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాగోలపల్లిలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర - తాళ్ళపూడి: ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరుడైన పొట్టి శ్రీరాములు వర్ధంతి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో శ్రీరాములు చిత్ర పటం వద్ద విద్యార్థులు, ప్రధానో పాధ్యాయుడు దుర్గారావు నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్ర సాధనకు శ్రీరాములు చేసిన పోరాటాన్ని, ఆయన జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కూడా ఇప్పటినుండే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని విద్యలో బాగా రాణించాలన్నారు.

షేక్ సాబ్జి మరణం ఉపాధ్యాయ సంఘాలకు తీరని లోటు

విశాలాంధ్ర - గోపాలపురం : ఉపాధ్యాయ సంఘాల తరపున ఎమ్మెల్సీగా పనిచేస్తున్న షేక్ సాబ్జి ఆకస్మిక మరణం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు తీరనిలోటని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి చెక్ పోస్ట్ సెంటర్ మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు ఎమ్మెల్సీసాబ్జీ మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పలు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు స్థానిక చెక్‌పోస్టు సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తూ 30 ఏళ్ల పాటు ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి సాబ్జి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి శ్రీనివాసరావు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి. ఉమాదేవి, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయినాథ్, యుటిఎఫ్ నాయకులు జాన్, జి.వెంకటేశ్వరరావు, ఎం. నాగేశ్వరరావు, జి. రామారావు, సీనియర్ యుటిఎఫ్ నాయకులు సిహెచ్ భాస్కరరావు, వెంకటరెడ్డి, ఎన్‌సిహెచ్ రత్న కుమారి, వెంకటలక్ష్మి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్ర నిర్వహణను అడ్డుకున్న తల్లులు

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి మండలం రామవరంలో అంగన్వాడీ కేంద్రం(కోడ్ 153) నిర్వహించడానికి వాలంటీర్, సచివాలయ సిబ్బంది సిద్ధపడగా పిల్లల తల్లులు అడ్డుకున్నారు.శుక్రవారం సచివాలయ సిబ్బంది అంగన్వాడీ కేంద్రానికి చేరుకోగా అనుభవం లేని మీరు ఎలా పిల్లలను చూడగలరా అని ప్రశ్నించారు..పిల్లలు లేకుండా అంగన్వాడి కేంద్రం తెరిచి ఏమి చేస్తారని అంగన్వాడీలు వచ్చేవరకు పిల్లలను పంపమని మహిళలు తెగేసి చెప్పారు. పాతబడిన గృహాల్లో అంగన్వాడి కేంద్రాలు నిర్వహించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

గోతులు పూడ్చాలంటూ జనసేన పాదయాత్ర

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట - కాకినాడ ప్రధాన రహదారిలో గోతులు పూడ్చాలని డిమాండ్ చేస్తూ జనసేన పెద్దాపురం నియోజక వర్గ ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో నిరసన పాదయాత్ర నిర్వహించారు. శుక్రవారం సామర్లకోట మండలం వికేరాయపురం గ్రామ సరిహద్దులు మొదలు మాదవపట్నం గ్రామం వరకు ఆరు కిలోమీటర్ల మేర ఈ నిరసన పాదయాత్రను జనసేన పార్టీ నాయకులు నిర్వహించారు. రోడ్డుకు పడ్డ గుంతల కారణంగా వాహనాలు పాడవుతున్నట్టు చూపిస్తూ కారును తోస్తూ ఈ నిరసన ర్యాలిని నిర్వహించారు. పాదయాత్రలో వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ నినాదాలు ఇచ్చారు. పాదయాత్ర ముగింపు స్థలమైన మాధవపట్నం గ్రామ సెంటర్లో తుమ్మల బాబు మాట్లాడుతూ సామర్లకోట - కాకినాడ ప్రధాన రహదారిలో ప్రతిరోజు వేలాది సంఖ్యలో వాహనాల రాకపోకలు జరుగుతున్నా యన్నారు. గోతుల్లో పడి అనేకమంది ప్రయాణికులు, మహిళలు తీవ్రంగా గాయపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే సామర్లకోట కాకినాడ రహదారిలో గోతులు పూడ్చి సుఖవంతమైన ప్రయాణాలు ప్రజలకు అందించకుంటే జనసేన పార్టీ నుంచి ఆందోళనలు తీవ్రతరం చేయనున్నట్టు ఆయన హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పూర్వ తూర్పుగోదావరి జిల్లాల కార్యదర్శి పిట్టా జానకి రామారావు, పట్టణ అధ్యక్షులు సరోజ వాసు, పార్టీ నాయకులు మంచెం సాయిబాబు, సుంకర కృష్ణవేణి పెంకే వెంకటలక్ష్మి, జాన శ్రీను పిల్లి శ్రీను, అనుసూరి శ్రీను, పెంకే వెంకటేష్, పన్నీరు వెంకటేశ్వరరావు, పబ్బినీడి ఈశ్వరరావు, దాసు, శివ బాబు, పబ్బినీడి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు బోసం సాయిబాబా మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సాహించాలన్నారు. మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సాహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇటువంటి దివ్యాంగ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మండల నాయకులు కనుమూరి శ్రీనివాస రాజు, మండల విద్యాశాఖాధికారులు వర ప్రసాద్, పాచ్చా సాహెబ్, ఐఈఆర్ టీచర్లు అరుణ, జానకి, ఉపాధ్యాయులు ప్రసాద్, సురేష్, ఆఫీసు సిబ్బంది రాంబాబు, సిఆర్‌పిలు జాన్, సుధాకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ సూర్యనారాయణపురంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి శివ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి శివ మాట్లాడుతూ ఈ విగ్రహం కాకినాడలో సూర్యనారాయణపురంలో మొట్టమొదటిగా ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహం అని అటువంటి మహానుభావునికి నివాళులర్పించడం తమ అదృష్టమని తెలిపారు. భాష ప్రయోక్త రాష్ట్రాల ఏర్పాట్లు ఆ మహనీయుడు కృషి వలన ఆయన ఆత్మ త్యాగం వలన మాత్రమే ఏర్పడ్డాయని ఆయన పట్టుదలతో 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఈ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. ప్రపంచంలోనే పేరుగాంచిన ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిన ఆ మహానుభావుడు దీక్ష పట్టుదల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తలాటం సత్య, సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ నాయకులు, ఆకుల శ్రీనివాస్ వాసిరెడ్డి సతీష్, దారం సతీష్ షమీర్, కసుమూర్, సాయి అజయ్ యాదవ్, మిర్యాల హైమావతి, చీకట్ల వాసు, మనోహర్, గుప్త తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : రాబోయే ఎన్నికల్లో వైసిపిని గెలిపించి హ్యాట్రిక్ గిఫ్ట్‌కు జగన్‌కు ఇవ్వాలని మాజీ మంత్రి, వైసీపీ నేత తోట నరసింహం పిలుపు నిచ్చారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో నరసింహంకు ఆయన అనుచరులు తొలుత స్వాగతం పలికారు. తదుపరి కాకినాడ రోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గత రెండు రోజుల క్రితం పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డిని నరసింహం కలిసిన అనంతరం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడంపై కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. ఉత్సాహంగా బాణా సంచాలు కాల్చి హడావిడి చేశారు. అనంతరం జగ్గంపేట శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాలులో పార్టీ నాయకులు అత్తులూరి సాయిబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నరసింహం మాట్లాడుతూ నవరత్న పథకాలను అందజేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. జగన్‌ను మరో సారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని, నియోజకవర్గంలో మూడోవ సారి వైసిపిని గెలిపించి హ్యాట్రిక్ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహం తనయుడు రాంజీ, తామరాడ సర్పంచ్ తోట అయ్యన్న, వైసిపి నాయకులు గల్లా ఏడుకొండలు, రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, తులా రాము, రామకుర్తి జగాలు, ఎస్ఎ గఫూర్, రావుల గణేష్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు చట్టం రద్దు చేయాలి

న్యాయవాదులు నిరసన

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజల స్థిరాస్తులకు నష్టం కలిగించే ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నెం.27/2023ను రద్దు చేయాలని న్యాయవాదులు నిరసన తెలియజేశారు. కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తింటి విశ్వేశ్వరరావు సారధ్యంలో న్యాయవాదులంతా బార్ అసోసియేషన్ ప్రాంగణం వద్ద ఫ్లెక్సీ బ్యానర్‌తో నిరసన తెలియజేశారు. ఈ యాక్ట్ వల్ల ప్రజలకు నష్టం జరుగుతుందని ప్రభుత్వం అక్టోబర్ 31, 2023 నుంచి అమలులోకి వచ్చిన ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ భూ హక్కు చట్టం ప్రకారం ఎటువంటి అరహత అనుభవం లేని రాష్ట్ర ప్రభుత్వం చే నియమింపబడు ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ నమోదు చేసే హక్కు రిజిస్టర్‌లో ఒక్కసారి భూ హక్కు దారుడు పేరు నమోదు తరువాత ఈ భూములపై ఎవరూ కోర్టుకు వెళ్ళే అవకాశం ఉండదని, దీని వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తుందని, ఈ యాక్ట్ రద్దు గురించి న్యాయవాదులు చేస్తున్నటువంటి న్యాయపరమైన పోరాటములకు ప్రజలు సహకరించ వలసినదిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చెక్కా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బద్రరావు, ట్రెజరర్ బహదూర్ షా, మహిళా కమిటీ మెంబర్ జి కళ్యాణి, మహిళా కార్యదర్శి సునీత తదితర న్యాయమూర్తులు పాల్గొన్నారు.